254) ఆహిరి

ప॥ రమణి భాగ్యమునేడు రచ్చలకెక్కె । తమకపు వలపు నీతలకేల యెక్కదో ॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ చెలితలపులో చింత చెక్కిటి చేతికి వచ్చె । యెలమి నీచిత్తమింకా నేలరాదో ।
నిలువున కాకలెల్లా నిట్టూరుపుల బుట్టె । తలిరుబోడిపై నీకు దయయేలపుట్టదో ॥
చ॥ దట్టపు గోరికెలెల్లా తనుపులకలదీరె । యిట్టెవిన్నపాలు గతలేల తేరవో ।
చిట్టకపు విరహము చెమటలగాన వచ్చె । గట్టిగా నీమోహమేల కానరాదో ॥
చ॥ నిక్కుగుచము లింతివి నీ కాగిటనే మించె । యెక్కువ నీ సిగ్గు లికనేల మించవో ।
ప్రక్కన శ్రీవేంకటేశ పడతిగూడితి విట్టె । తక్కించి మన్నించ నీకు దరియెట్టాయనో ॥

255)